

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## దసరా పండుగ ఏర్పాట్లలో ప్రజలు

**ఘట్‌కేసర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** దసరా పండుగను శనివారం ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో దసరా కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఇంటా దసరా పండుగ సందడి నెలకొంది. ఆర్థిక స్తోమతను బట్టి నూతన దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. ఘట్‌కేసర్‌లోని కృష్ణ క్లాత్ స్టోర్, విజయలక్ష్మి తదితర వస్త్ర దుకాణాల్లో విపరీతమైన రద్దీ నెలకొంది. పూలు, పండ్లు, కిరాణం, వస్త్ర, చెప్పుల దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. విజయదశమి పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు అవసరమైన సామాన్లు కొనుగోలు చేస్తున్నారు. ఘట్‌కేసర్‌లో బంతి, చామంతి పూలు, గుమ్మడికాయలు, కొబ్బరికాయల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. పండుగ సందర్భంగా పూలవ్యాపారులు ధరలను పెంచి విక్రయాలు జరుపుతున్నారు. మహిళలు తమ ఇళ్లలో వివిధ రకాల పిండి వంటకాలు చేస్తున్నారు. పండుగకు కూతుళ్లు, అల్లుళ్లను తమ ఇంటికి పిలిపించుకున్నారు. శుక్రవారం మహర్నవమి సందర్భంగా వ్యాపారులు, కార్యాలయాలలో యాజమానులు పూజలు చేశారు.

## డిజె నిషేధంపై నిర్వాహకులకు అవగాహన : ఎస్ఐ శేఖర్

**ఘట్‌కేసర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** డిజే నిషేధం అమలులోకి వచ్చిందని ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫంక్షన్ హాలు, డిజే నిర్వహకులకు డిజే నిషేధంపై అవగాహన కల్పించారు. రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో ఏలాంటి డిజే సిస్టమ్‌లకు అనుమతి ఉండదని ఆయన తెలిపారు. సీపీ ఆదేశాలు ఉల్లంఘించి డిజే నిర్వహించిన వారిపై బిఎన్ఎస్ 223, 280, 292, 293, 324, 152 సెక్షన్ల ప్రకారం పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని వివరించారు. ఎస్ఐ నరిసింహ్మా, పంక్షన్‌హాలు, డిజే, మైకుల నిర్వహకులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిన బిఆర్ఎస్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### రాష్ట్రాన్ని విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం



సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని, వందల కోట్ల రూపాయలను హంగు ఆర్భాటాలకు కేటాయించి వాళ్ల గడులు నిర్మిస్తే.. ఇందిరమ్మ రాజ్యంలో తాను మాత్రం బడులు నిర్మిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపనను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బొర్రా వెంకటేష్, చేవెళ్ల, పరిగి ఎమ్మెల్యే కాలె యాదయ్య, రాంమోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఐదు వేల పాఠశాలలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూసివేయించారని విమర్శించారు. దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖశాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న.. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే వాగ్ధానం చేశానని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విద్య, వైద్య రంగాన్ని అగ్రపథాన నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు వేలాది పాఠశాలలను కనుమరుగు చేసిందని, అందుకే ప్రతి పేద వాడికి నాణ్యమైన విద్యను అందించాలనే కృత నిశ్చయంతో సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నానని అన్నారు. విద్యాశాఖను పూర్తిగా ప్రక్షాళన చేసి నిర్వీర్యమైన విద్యారంగాన్ని మళ్లీ పునర్ నిర్మిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు కోరుకున్న విధంగా 34 వేల మందిని బదిలీ చేశామని, 21 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చామని అన్నారు. అదేవిధంగా 11 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్ ఏనాడు విద్యాభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. పేదలు చదవకూడదన్నది కేసీఆర్ అభిమతమని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన గురుకులాల్లో కనీస వసతులు కల్పించలేదని ఈ సందర్భంగా వివరించారు.

**ఓడించినా.. బుద్ధి మారలే**

గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుగా ఓడించినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ తీరుపై విరుచుకుపడ్డారు. పార్లమెంటులో గుండు సున్నా వచ్చినా ఇంకా జ్ఞానోదయం కాలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొడుకును మంత్రి, కూతురిని ఎంపీ, సడ్డకుని కొడుకుని రాజ్యసభ సభ్యుడిగా, అల్లుడిని ఇరిగేషన్ శాఖ మంత్రిగా చేయడం కేసీఆర్‌కే చెల్లిందని విమర్శించారు.

**ఆర్ఎస్ ప్రవీణ్‌పై విమర్శలు**

ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు తప్పు పడుతున్నారని ముఖ్య మంత్రి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాలమూరు దళిత బిడ్డ అని కేసీఆర్ దొర పంచన చేరగానే ఆయన ఆలోచన విధానం మారిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. విద్యావ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించి నిపుణులు, మేధావులతో సంప్రదించి ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్ణయానికి వచ్చామని అన్నారు. గురుకులాలకు కార్యదర్శిగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ ఇంటిగ్రే టెడ్ స్కూళ్లను విమర్శించడం బాధాకరమని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, రాంమోహన్ రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బొర్రా వెంకటేష్, కలెక్టర్ శశాంక, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ శశాంక

### తెలంగాణలో విద్యాభివృద్ధికి కొత్త దిశ : శేఖర్‌రెడ్డి

**కొత్తూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త** శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెల్లారం శేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు చేయడం ద్వారా విద్యాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను శేఖర్‌రెడ్డి ప్రశంసించారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యంగా నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న ఈ విధమైన పాఠశాలలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యాభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని హామీ ఇచ్చారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యెల్లారం శేఖర్‌రెడ్డి



శ్రీలక్ష్మీఅనంతపద్మనాభస్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న అర్థ సుధాకర్‌రెడ్డి

## అనంతపద్మనాభస్వామికి పట్టువస్త్రాలు

**వికారాబాద్ రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త** శ్రీ అనంతపద్మనాభస్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెరుగుబసంతం వేడుకను శుక్రవారం ప్రఖ్యాత దేవాలయం ఆలంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అనావాయితీగా స్వామి వారికి పట్టువస్త్రాలను వికారాబాద్ మునిసిపల్ తరపున చైర్‌పర్సన్ శ్రీమతి చిగుళ్ల మంజులరమేష్ సమర్పించారు. ఈసంవత్సరం చైర్‌పర్సన్ మంజులరమేష్ అందుబాటులో లేకపోవడంతో వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి సతీసమేతంగా శ్రీలక్ష్మి నంతపద్మనాభస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా అర్థ సుధాకార్‌రెడ్డి కుటుంబం తరపున అనవాయితీగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా పట్టువ స్త్రాలు సమర్పించడం జరిగింది. అనంతరం గరుడవాహనంపై ఊరేగుతున్న స్వామివారికి పల్లకిసేవలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణానికి చెందిన పెద్దలు భక్తులు ఆలంపల్లి వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించండి

### సిఎం రేవంత్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**కొందుర్గు, ప్రభాతవార్త, అక్టోబరు 11 :** షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కొందుర్గు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరిగిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సమీకృత గురుకులాన్ని దాదాపు 150 కోట్లతో తన నియోజకవర్గంలో నిర్మిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు సంబంధించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత తాగు, సాగునీటి రంగాలను అభివృద్ధి చేసే దశలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించాలని సీఎం దృష్టికి తెచ్చారు. అదేవిధంగా మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. అనేక గ్రామాలకు, తండాలకు లింకు రోడ్ల సౌకర్యం లేదని, వాటికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే నాలుగు లైన్ల రోడ్ల విస్తీర్ణం వలన అనేక మంది నిరుపేదల ఇండ్లు పోతున్నాయని, బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రోడ్ల విస్తరణకు సంబంధించి అభివృద్ధి నిధుల కింద దాదాపు 25 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ షాద్‌నగర్ శంకర్ శానా లిస్టు ఇచ్చాడని, ఇంటికెళ్లి చదువుకొని వాటిపై నిర్ణయం తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. తనతో ఎమ్మెల్యే శంకర్ ఎంతో పోట్లాడి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించుకున్నాడని తెలిపారు. చెప్పిన విధంగానే 48 గంటల్లో ఇంతపెద్ద కార్యక్రమానికి ఏర్పాట్లు చేసి విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే శంకర్‌తో పాటు అన్నిశాఖల ఉద్యోగస్తులకు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.



బతుకమ్మలతో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి

**శంషాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త** రాజేంద్రనగర్ నియోజకవర్గ దసరా నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బతుకమ్మ సంబరాలు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌బినగర్ సాతం రాయి శంషాబాద్ ఓల్డ్ పోలీసు స్టేషన్ సిద్దెంతిలో అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనా న్నరు.లీ సందర్భంగా బతుకమ్మ పండుగ దేవినవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరు జీవితాంతం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాతుక శ్రీనివాస్ వంశీయాదవ్ సందీప్ సతీష్ అవదూత గణేష్ మధు బాబు నాని ఆనంద్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సంక్షేమమే పట్టణ పరిశుభ్రతకు పునాది

### మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

**కొత్తూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని 8వ వార్డులో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ యూనిఫామ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సంక్షేమంగా ఉన్నప్పుడే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. వారి ఆరోగ్యాన్ని మనం కాపాడితే పట్టణ ఆరోగ్యాన్ని వారు కాపాడుతారని చెప్పారు. అందు కోసమే వారి సంక్షేమానికి మున్సిపల్ పాలకవర్గం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్ సీనియర్ నాయకులు మాదారం కృష్ణగౌడ్ విశ్రీనివాస్ బండి శ్రావణ్ రాఘవేందర్ యాదవ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొనా న్నరు.



# ఆర్కతలకు మహర్దశ

- ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం కొనసాగుతున్న అభివృద్ధి పనులు
- ఆకాశాన్ని అంటుతున్న భూముల ధరలు
- అసైన్డ్ భూమి పట్టాలకు దక్కిన పరిహారం



ఆర్కతలలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణం పనులు

**నవాబుపేట, అక్టోబరు 11 ప్రభాతవార్త** గత ప్రభుత్వం ఆయాంలో వికారాబాద్ జిల్లాను పరిగణలోకి తీసుకుని మండల పరిధిలోని ఆర్కతల గ్రామాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లఏర్పాట్ల కోసం ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో టీఎస్ఐఐసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆర్కతల, మోమిన్‌పేట మండలం ఎన్కతల రెవెన్యూ పరిధిలోని దాదాపు 12 వందల ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈ భూములు మొత్తం ప్రభుత్వ భూములే కావడం విశేషం. అయితే ఈ భూముల్లో ప్రభుత్వం కొందరికి పట్టాలు ఇచ్చింది. వారి భూములు కూడా ఈ యూనిట్ల అవసరం కోసం ప్రభుత్వం తీసుకుని అందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం భూములు నష్టపోయిన రైతులకు ఎకరానికి 16 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించింది. దీంతో రైతులు ఇతర ప్రాంతాల్లో పట్టా భూములు కొనుగోలు చేసుకునిసాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొందరు ఇతరాత్ర వ్యాపారాలు కూడా చేసుకుంటున్నారు. ఈ యూనిట్ల ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా రోడ్ల అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్న నేపథ్యంలో ఈ గ్రామం పరిసర ప్రాంతం భూముల ధరలు అమాంతం పెరిగిపోయాయి. దాదాపు ఎకరం ధర రెండు కోట్ల రూపాయలకు పైగా ఉంది. ఈ యూనిట్ల ఏర్పాటుకు ముందు రోడ్డుకు ఇరువైపుల ఎకరం ధర కేవలం 30 నుండి 40 లక్షల రూపాయలుగా ఉండేది. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ ప్రాంతాని విలువ పెరిగింది. చుట్టూ ప్రక్కల ఉప్పటికే వెంచర్లు వెలిశాయి. క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. యూనిట్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో 100 ఫీట్ల విస్తీర్ణంతోరోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. వందలఎకరాల భూమి భీడు భూమిగా సాగుకు యోగ్యంగా లేనిదిగా ఉన్న నేపథ్యంలో నేడు రోడ్ల నిర్మాణాలతో కళకలలాడుతున్నాయి.గ్రామానికి మోమిన్‌పేట మండలం ఎన్కతల నుండి ఉన్న బీటీ రోడ్డును సహితం ఇప్పటికే డబుల్ రోడ్డుగా నిర్మాణం చేశారు. భూములకు అధిక ధర పలకటంతో ఇక్కడ భూములు విక్రహించిన వారు ఇల్లు నిర్మాణాలు చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతాల్లో తక్కువ ధరలకు భూమి కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతోగ్రామస్తులు ఆర్థికంగా బలపడుతూ మెరుగైన జీవనాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలోనే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న గ్రామంగా ఈ గ్రామాన్ని చెప్పవచ్చు. పరోక్షంగాగ్రామస్తులకు ఉపాధి కూడా లభించడం విశేషం. అభివృద్ధి పనులలో భాగంగా ట్రాక్టర్లు, జేసీబీలు, టిప్పర్లు అవపరమైన నేపథ్యంలో గ్రామ నిరుద్యోగ యువత వాహనాలను కొనుగోలు చేసి ఉపాధి పొందుతున్నారు. అంతే కాకుండా భూముల క్రయ విక్రయాలకు మధ్యవర్తిత్వం వహించే వారికీ, గ్రామానికీ ప్రాతినిధ్యం వహిస్తు వారికీసహితం ఉపాధి లభిస్తోంది. అదరి చూపు ఆర్కతల వైపే అనడంలో సందేహం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు జరిగితే గ్రామం మరింతగా అభివృద్ధి పథంలోకి వెళ్ళనుంది. మండలానికే తలమానికం కానుంది. ఇదిలా ఉండగా హైద్రాబాద్‌కు మరో మణిహారం ట్రిపుల్ ఆర్ నిర్మాణం కూడా మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి, పులుమామిడి, పూలపల్లి, గంగ్యాడ, నారేగూడ గ్రామాల మీదుగానిర్మాణం కాన్నుదని సంకేతాలు వినిపిస్తున్నాయి. దీంతో మండలానికి సహితం మహర్దశ పట్టనుందని మండలప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

# విద్యా హబ్‌గా కొడంగల్ అభివృద్ధి

**పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, ఎనుముల తిరుపతిరెడ్డి.. భూమిపూజలో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ**





సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కొడంగల్,అక్టోబరు 11ప్రభాతవార్త** విద్యా వవస్దను మెరుగుపరిచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ ఆర్.గురునాథ్‌రెడ్డి,సీఎం రేవంత్‌రెడ్డి సోదరుదు,కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుపతిరెడ్డి అద్వర్యంలో కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ పరిసర ప్రాంతంలో యువ భారత్ సమీకృత గురుకుల పాంశాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డిలతో కలసి భూమిపూజ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్దను పటిష్ట పరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్దులకు ఒకే ఆవరణలో బోధన చేపట్టడం జరుతుందని తెలిపారు. కొడంగల్‌లో 20 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు,కంప్యూటర్ సెంటర్‌లు,లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుల,మత,వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్,ఫుట్‌బాల్ మైదానంతో పాటు బాస్కెట్ బాల్,టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేసి విద్యార్దులను విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాద్యాయ నియమకాలు చేపట్టందన్నారు.తెలంగాణా అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ద కనపరుస్తూ ప్రత్యేకంగా ఉన న్నతాధికారులతో కూడిన విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్,సుధీర్‌బాబు, సబ హ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,అసిస్టేంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్‌అండ్‌బీ ఎస్ వసంత్‌నాయక్,ఈఈ శ్రీధర్‌రెడ్డి,పంచాయతీరాజ్ ఈఈ ఉమేష్, డిఎస్సీ డబ్ల్యూ మల్లేశం,డిటిడబ్ల్యూఓ హనుమంత్‌రావు,బీసిడబ్ల్యూ ఉపేందర్,తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్ చైర్మేన్ ఉషారాణి,మున్సినల్ కమీషనర్ బలరాంనాయక్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాతను దర్శించుకున్న ఎంపి రాజేందర్ తదితరులు

## దుర్గామాతకు ఎంపి ఈటల పూజలు

**ఘట్‌కేసర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దుర్గామాతకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘనంగా పూజలు నిర్వహించారు. గురుకుల్ మైదానంలో శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని నిత్యం వివిధ రూపాలలో అలంకరించి నిత్య పూజాది కార్యక్రమాలు చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్‌లో దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేసి అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను నిర వ్రహిస్తున్నారు. నిర్వహకుల ఆహ్వానం మేరకు ఎంపీ ఈటల రాజేందర్, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, వేణుగోపాలరెడ్డిలు శుక్రవారం సాయంత్రం దుర్గా మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డిలు ఆయనను సన్మానించి ప్రసాదం అందజేశారు. అనంతరం ఎదులాబాద్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. దీక్షపరులు భక్తి, శ్రద్దలతో అమ్మవారిని పూజించి నిత్యం నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావిస్తున్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**
సీతాఫల్‌మండి డివిజన్‌లోని బీదలబస్తీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిధులతో ఏర్పాటైన ఓపెన్ జిమ్‌ను గురువారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం, ఫిజికల్‌గా దృడంగా ఎదగాలనే లక్ష్యంతోనే జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గంలో చాలాచోట్ల ఇలాంటి జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, కృష్ణమూర్తి, రవిప్రసాద్ గౌడ్, భాస్కర్‌గిరి పాల్గొన్నారు.

## శ్రీభూలక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో మహిషాసురమర్ధినీదేవి అలంకారం



శ్రీభూలక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో శ్రీమహిషాసుర మర్ధినీదేవి అలంకారం.

**బేగంపేట అక్టోబరు 11,ప్రభాతవార్త**
దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బేగంపేట ప్రకాశం నగర్ శ్రీభూలక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో శ్రీమహిషాసుర మర్ధినీదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధాం, ఈ ఓ విఠలయ్యల ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పంచభూత పరిద్రోదక కుంకుమ మహాభిషేకం చేసారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

## కస్తూర్బానగర్‌లో దుర్గామాత పూజలో తలసాని



కస్తూర్బా నగర్‌లో నిర్వహించిన దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట అక్టోబరు 11,ప్రభాతవార్త**
దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రాంగోపాల్‌పేట డివిజన్ కస్తూర్బానగర్‌లో నిర్వహించిన దుర్గామాత పూజలో పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసానిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, బలరాం, కోటి, గౌరి, శ్రీలక్ష్మీ, సుహాసిని, నళిణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో అన్నప్రసాద వితరణ



భక్తులకు అన్న ప్రసాదాన్ని అందిస్తున్న వనం శ్రీనివాస్

**సంజీవరెడ్డినగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త**
శ్రీదేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ దుర్గా కన్వెన్షన్ ప్రొప్రైటర్ వనం శ్రీనివాస్ ఆధ్వరనయంలో దుర్గాపూజా అనంతరం అన్నప్రసాద వితరణ శుక్రవారం బల్కంపేట్ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంకు విచ్చేసిన భక్తులకు ప్రాసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.హనుమంతరావు, పోతరాజు కుమార్, మోత్కుపల్లి రమేష్, కొత్తపల్లి రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహర్నవమి సందర్భంగా చండీహోమం

**పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు**



చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలలో భాగంగా మహర్నవమిని పురస్కరించుకుని చండీ హోమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం న్యూనల్లకుంట మదర్ డైరీ పార్క్‌లో బి.రవి శాస్త్రి మరియు రాజేంద్రప్రసాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సతీమణి కాలేరు పద్మతో కలసి పాల్గొని పూజలు నిర్వహించారు.



నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకర మఠంలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీశారదాంబ అమ్మావారు

## ఇక్కడి కార్మికుల తరువాత ఇతరులకు కేటాయించండి

**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**




నిరసన తెలుపుతున్న కార్మికులు, సిపిఐ నాయకులు

**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 11, ప్రభాతవార్త**
జగద్గిరిగుట్ట అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్‌లు విచ్చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా చివరి బస్‌స్టాప్ వద్ద అడ్డా ఏర్పాటు చేసుకొని పని చేస్తుంటే జనాభా పెరగడం, వాహనల రద్దీ పెరగడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు, యాక్సిడెంట్‌లు జరిగి మరణాలు కూడా సంభవించి మృతి చెందిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని 2 సంవత్సరాల క్రితం హెచ్‌ఎంటి ఖాళీ స్థలంలో అడ్డగా ఏర్పర్చుకుని పని చేస్తున్నారని, ఈ విషయాన్ని లేబర్ ఆఫీస్‌లో, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వగా 2 నెలల క్రితం గాజులరామారం ఆర్‌ఐ వచ్చి సర్వే జరిపి పరిశీలించడం కూడా జరిగిందన్నారు. కానీ నేడు ఆకస్మాత్తుగా ఈ స్థలాన్ని అమల బ్లూ క్రాస్ సొసైటీకి కేటాయించమని, అడ్డా నాయకులను కానీ, ఎవ్వరికీ చెప్పకుండా ఇక్కడున్న జాతీయ జండాను, కార్మిక జండాను తొలగించి స్థలాన్ని చదును చెయ్యడం దారుణమని, భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించి తరువాత ఇతరులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థలం కేటాయించకుండా అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తే తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హరినాథ్, దుర్గయ్య, బాబు, రవి, రాము, సామెల్, యాదగిరి, సోమయ్య, వెంకన్న, చంద్రయ్య, సైదులు, కరుణాకర్, అంజి, మధు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారు గర్వించదగ్గ సంగీత దర్శకులలో ఒకరు సాలూరి రాజేశ్వరరావు

**-మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, జస్టిస్ చంద్రకుమార్**




'సాలూరి సంగీత పురస్కారాల' ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:**
మహాత్ములను, మహానుభావులను విశేషంగా కృషిచేసిన, సమాజహితం కోసం పాటుపడ్డ వారిని గుర్తు చేసుకోవడం మంచి సంప్రదాయం అని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి రసమయి సంస్థ ఆధ్వర్యంలో రఘుపతివెంకయ్య అవార్డుగ్రహీత డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు 102వ జయంతి మహోత్సవం సందర్భంగా 'సాలూరి సంగీత పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎంకె.రాము ఆధ్వర్యంలో జరిగింది. సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరై ప్రసంగించారు. తెలుగు సినీరంగంలో సుమారు ఐదు దశాబ్దాలపాటు మధురమైన గీతాలను అందించిన గొప్పవ్యక్తి సాలూరి రాజేశ్వరరావు అని అన్నారు. తెలుగువారు గర్వించదగ్గ సంగీత దర్శకులలో ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు సాలూరి వాసూరావు తదితరులు పాల్గొన్నారు. సాలూరి సంగీత పురస్కారాలను కొప్పుల ప్రవీణ్, చింతలపాటి మూర్తి, శ్రీలం రమణ, సౌమ్య వారణాసి, హిమబిందు తదితరులకు అందించి గౌరవించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాలూరి వాసూరావు స్వరపరిచిన 'ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాల గానం' కార్యక్రమం సాలూరి వారి పురస్కార స్వీకర్తలచే అద్భుతంగా సాగింది.

## కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటాం

**-చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న**

**యాకుత్‌పుర,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
పాతబస్తీలోని కాంట్రాక్టర్ల సమస్యలను జిహెచ్‌ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న అన్నారు. పాతబస్తీ చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లో శుక్రవారం కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ జోన్ పరిధిలోని ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టుల సమస్యలను తెలుసుకునేందుకు జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు మేరకు సమావేశాన్ని నిర్వ హించామని తెలిపారు. కాంట్రాక్టర్లు సమస్యలను జిహెచ్‌ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంట్రాక్లర్టు వారికి కేటాయించిన అభివృద్ధి నిర్మాణాలను ఆలస్యం చేయకుండ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ ఎస్‌ఈ మహేశ్వర్‌రెడ్డి, మలక్‌పేట్, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్ సర్కిళ్ల ఈఈలు ఫీర్‌సింగ్, ఏకాంబరం, సలావుద్దీన్, హరికిశోర్, ప్రకాశం ,సరేందర్ గౌడ్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మావారికి మాజీ ఎమ్మెల్యే పూజలు



వెంగళరావు నగర్‌లో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి యువసంకల్ప ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద పూజల్లో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి.

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 12, ప్రభాతవార్త**
శ్రీశ్రీ పెద్దమ్మ తల్లిని నమ్ముకునే ప్రతి భక్తుడికి అన్ని వేళల శుభం చేకూరుతుందని జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. దేవినవరాత్రులు సందర్భంగా వెంగళరావు నగర్‌లో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి యువసంకల్ప ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపంలో జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు పి.వి.ఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్జున్, సుశీల్‌కుమార్, లియాకత్ ఆలీ, వినోద్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ ఢీకొని వ్యక్తి మృతి..

**బేగంపేట, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**
బేగంపేట పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీకార్ ఉపకార్ జంక్షన్‌లో కరీంనగర్ డిపోకు చెందిన బస్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మద్యాహ్నం సమయంలోకరీంనగర్ డిపోకు చెందినార్టీసీ బస్ ఏపీ29జెడ్1796 నంబర్ కలిగిన బస్సు జేబీఎస్ నుంచి బయలుదేరి కరీంనగర్ వెళుతుండగా స్వీకార్ ఉపకార్ జంక్షన్ వద్దకు వచ్చేసరికి వాటర్ బాటిల్స్, చిప్స్ అమ్ముకునే భరత్ మూలమలుపులో తిరుగుతున్న బస్సు వద్దకు వచ్చే ప్రయత్నం చేశాడు. మూలమలుపులో ఉన్న భరత్‌ను ఆర్టీసీబస్ ఢీకొంది. ఘటనలో భరత్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108కు సమాచారం ఇచ్చి గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై బేగంపేట పోలీసులు కేసునమోదు చేశారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు బేగంపేట పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ జే.నాగరాజు తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్




విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న కార్ఖానా ఏసీపీ రమేష్

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడే పాత నెరస్తుడిని కార్ఖానా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కార్ఖానా ఏసీపీ రమేష్ కథనం ప్రకారం... చంద్రాయణగుట్ట నివాసి యూసఫ్ కుమారుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ (42) ఈనెల 7న ప్రియా కాలనీలో ఓ ఇంటి తాళాలు పగుల గొట్టి, జవహర్ రైల్వే కాలనిలో మరో ఇంటి తాళాలు పగుల గొట్టి రూ. 4వేల నగదు, రూ. 10లక్షల విలవచేసే బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి దొంగతనాలకు పాల్పడింది పాత నేరస్తుడిగా గుర్తించి వలపన్ని అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి ఇప్పటికే పలు కేసులలో జైలు శిక్ష అనుభవించాడు. అంతేకాకుండా ఇతనిపై 107 కేసులు కొనసాగుతున్నాయి.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న 24 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులను కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, పాలకవర్గంతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది, మ్యాదరబోయిన వేణుయాదవ్, గోవింద రవి, శ్రీనివాస్, బొల్లి కల్పన శ్రీనివాస్, భూక్య సరోజన, మిర్యాల రమేష్, వల్లపు రాజు, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, లలిత, శ్రీలత పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూత

**అక్కన్నపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని పంతుల్‌తండా గ్రామానికి చెందిన కరంటోతు కవిత, స్వరూపలు రోడ్డు ప్రమాదంలో, విద్యుత్ షాక్‌తో భూక్య శివలాల్‌లు మృతి చెందగా విషయం తెలుసుకున్న తండాలోని ఉద్యోగస్తులు, నాయకులు వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించి మానవత్వం చాటుకున్నారు. కరంటోతు కవిత, స్వరూపల కుటుంబాలకు రూ. 60 వేలతో పాటు విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన శివలాల్ కుటుంబ సభ్యులకు రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేసి వారిని ఓదార్చారు. సహాయం అందించిన వారిలో భూక్య శంకర్‌నాయక్, రంగునాయక్, పురుషోత్తం నాయక్, భానోతు దూదియానాయక్, వెంకటయ్యనాయక్, శ్రీనివాస్, తిరుపతినాయక్, వాల్య, రవి, తిరుపతి, జంపన్న, లక్ష్మన్, రాజ్‌కుమార్, రైనా, శశికుమార్, హరిలాల్, జూంలాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**రాయపోల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం శ్రీమహిషాసుర మర్ధిని దేవిగా దుర్గామాత దర్శనమిచ్చారు. అమ్మవారికి నీలిరంగు వస్త్రాలు, పాయసాన్ని నైవేత్యంగా సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పంతులు శంకర్‌శర్మ, భక్తులు నామసాని స్వామి, నామసాని రాజు, కిచ్చుగారి రాజు, మంతూరి యాదిగిరి, సత్యనారాయణ, రాంరెడ్డి, నరేష్, మల్లేశం, నర్సింలు, సందీప్, ప్రకాశ్, కరుణాకర్, ప్రసాద్, బ్రహ్మచారి, సాయి, రాజు, కరుణాకర్, శివులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, అక్టోబరు 11 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన బాలమణికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.34,500 చెక్కు మంజూరు కాగా శుక్రవారం మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మల కనకయ్యలు చెక్కును బాలమణి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, మల్లేశం, కనకరాజు, యాదయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తిలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**మర్కుక్, అక్టోబరు 11 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాతను తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం దుర్గామాత ఉత్సవ సేవా సమితి సభ్యులు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేతి నరేందర్‌రెడ్డి, బేతి మధుసూదన్‌రెడ్డి, ముమ్మడి దొడ్డచారి, భానుప్రకాష్‌రెడ్డి, వెంకటేష్, స్వామి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా ఎన్నికైనా గిరిజన బిడ్డలకు సన్మానం

**చౌడాపూర్ అక్టోబరు11, ప్రభాతావర్త :** చౌడపూర్ మండల పరిధిలోని భజ్యనాయక్ తండాలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎన్నికైన గిరిజన బిడ్డలకు శుక్రవారం పరిగి నియోజకవర్గ సేవాలాల్ సేవా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గోర్‌సేనాబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాని ంచారు. దోమ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వెంకట్ ఎంఈవోగా ఎన్నిక వ్వడం జరిగింది. నూతన ఉపాధ్యాయులుగా హన్మంత్, మోహన్, అనూషలు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ...మా భజ్య నాయక్ తండాలో ముగ్గురు ఉపాధ్యా య ఉద్యోగం సాధించడం గొప్ప విషయం అన్నారు. తండా యువతకు ఎంతో ఆదర్శంగా మీ వృత్తి కొనసాగాలని కోరారు. తండా పెద్దలు విస్లావత్ పాండు నాయక్, ఉపాధ్యాయ బృందం ,యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ దుర్గా మాత పూజ



శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్

**చార్మినార్,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సలలో భాగంగా శనివారం జయ మాతా ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమం జరిగింది. వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్ శ్రీ దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అజయ్, సంజయ్, కేశవ్‌తో, టీ రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



బోరబండ స్వరాజ్‌నగర్‌లో శ్రీ హరి హర క్షేత్రంలో చండి హోమంలో పాల్గొన్న ఆలయ కమిటి నిర్వాహకులు కలవల సత్యనారాయణ.

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 12, ప్రభాతవార్త**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బోరబండ స్వరాజ్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారు శుక్రవారం మహిషాసుర వర్ధిని దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించారు. అదేవిధంగా ఆలయంలో చండీహోమం సుహాసిని పూజను ఆలయ నిర్వాహకులు కలవల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైభవంగా దుర్గా మాత ఉత్సవాలు



శ్రీ దుర్గా మాత ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు

**మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** కాలీకమాన్ నేతాజి సంఘంలో ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ దుర్గా మాత ఉత్సవాలు జరుగుతున్నాయి. భక్తులు భక్తి శ్రద్దలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దీపాంకర్ పాల్, రమేష్ ఘూత్, అశోక్ మాజీ, గౌతం షీ, అరుణ సమంత, తపాస్, భౌమిక్ పాల్గొన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి శోభా యాత్ర



పాతబస్తీలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి శోభా యాత్ర

**చార్మినార్,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం కమిటి ఆధ్వర్యంలోశ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి సేవా, భవ్య శోభా యాత్ర అత్యంత వైభవంగా హైదరాబాద్ పాతబస్తీలో జరిగింది. చార్మినార్, చార్‌కమాన్, మిట్టికాషేర్, అగర్వాల్‌కళాశాల, ఘాన్సీ బజార్‌తో పాటు పలు ప్రాంతాలలో శోభా యాత్ర కొనసాగిన అనంతరం తిరిగి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మందిరం ట్రస్టీ శశికళతో పాటు పలువురు పాల్గొన్నారు. చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## బెంగాలీ సమితి ఆధ్వర్యంలో దుర్గాపూజ

**-ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**




గవర్నర్ ను సత్కరిస్తున్న హైదరాబాద్ బెంగాలీ సమితి నాయకులు

**ముషీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో దుర్గాపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 8న లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభం అయిన శ్రీదుర్గా పూజ -2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను సమితి నాయకులు ఘనంగా సత్కరించారు.

## పాతబస్తీలో 15న దసరా సమ్మేళనం

**యాకుత్‌పుర,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
పాతనగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన దసరా సమ్మేళనంను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీ రాములు తెలిపారు. ఉప్పుగూడలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దసరా సమ్మేళనం బ్రోచర్‌ను ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. పాతబస్తీ ఉప్పుగూడ హనుమాన్ నగర్‌లోని ఎస్‌కెవి బంక్వ్యాట్‌హాల్‌లో గురువారం సాయంత్రం ఆరు గంటలకు దసరా సమ్మేళనం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ విచ్చేయనున్నారని, గౌరవ అతిధులుగా జిహెచ్‌ఎంసి సౌత్ జోన్ డిఎంసి అదుముల్లా శైలజ, కాచిగూడలోని ఎం.కె.వి.వి.జి.ఫౌండర్ ట్రస్టీ డి.రాఘవేందర్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ మున్సిల్ కమిషనర్ పుప్పాల రవీందర్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుంటున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

## సిద్ధిరాత్రి దేవిగా వనదుర్గా భవాని మాత

### -అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే

**పాపన్నపేట, అక్టోబరు 11,ప్రభాతవార్త:** దేవి శరన్నవారాత్రి ఉత్సవాలు ఏడుపాయల ఆలయంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన శుక్రవారం మహర్నవమిని పురస్కరించుకుని అమ్మ వారిని గర్భగుడిలోని మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించి మెరూన్ రంగు పట్టు వస్త్రంతో సిద్ధిరాత్రి దేవిగా, గోకుల్‌షెడ్‌లో మెరూన్‌రంగు పట్టు వస్త్రంతో సర్వనారాయణ దేవిగా అలంకరించి అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, మురళీశర్మ, రాజశేఖర్‌శర్మ, రాము శర్మ వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు తిలకించేందుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి సతీసమేతంగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. గోకుల్ షెడ్‌లో అమ్మవారికి భక్తులు కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**సుహాసిని పూజ-చండీ హోమం...**

ఆలయంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గోకుల్ షెడ్‌లో కొనసాగుతున్న ఉత్సవాల్లో ఆలయ పండితులు సుహాసిని పూజ, చండీ హోమం పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులను, జిల్లా కలెక్టర్‌ను ఆలయ అధికారులు శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## మహిషాసుర మర్ధినిగా భక్తులకు అమ్మవారి దర్శనం



మహిషాసుర మర్ధినిని దర్శించుకుంటున్న భక్తులు

**ఝరాసంగం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన శుక్రవారం అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు రజిని ప్రియ సంతోష్ పాటిల్, బొగ్గుల నాగేశ్వర్, రాచయ్యస్వామి, శ్రావణ్ సింగ్ ఠాగూర్, రికార్డు అసిస్టెంట్ రమేష్, ఆలయ అర్చకులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



తండాలో భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**కంగ్టి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని రాజారామ్‌తండాలో శుక్రవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవమి రోజున గ్రామస్తులు ఉపవాసం ఉంటూ, దుర్గాదేవి, మహిషాసుర అవతారంలో ఉండగా వీరు మేక పొట్టేళ్లతో బలిదానలు చేస్తారు. నవరాత్రి వేడుకలు బంజారా అది గురువు స్వర్గీయ తపస్వి రామరావు మహారాజ్ వీరిని చేపెట్టిన మార్గంలో నడుచుకుంటూ ప్రజలు సుఖ సంతోషంగా ఉండి, పాడి పంటలు సమృద్ధి గా ఉండాలని దుర్గమ్మను పూజిస్తారు. ఈ కార్యక్రమం దేవాలయ పూజారి శ్యామ్‌రావుమహారాజ్, అలాగే తండానాయక్, కారోబారి అలాగే తాజా మాజీ సర్పంచ్‌లు, ఖిరునాయక్, పరశురాం ఎంపీటీసీ గంగారాం, పరశురాం, దుమనాయక్, రాజేందర్, మణిరం, రవీందర్, గ్రామ శ్రీసేవ గనేష్, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మన్యనాయక్ తండాలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోగుబందార్‌లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గామాతను శుక్రవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవాలకు హాజరైన చంద్రశేఖర్‌రెడ్డిని సంత్ సంగ్రామ్ మహారాజ్ శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, నారాయణ్ జాదవ్, బబి రాజు, అర్జున్, విఠల్, కాశీనాథ్, సాయిలు, శ్రీనివాస్, రాంచందర్, దుర్గామాత దీక్షాపరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా అఖండ దీపారాధన

### విజేతలకు అమ్మవారి పట్టు చీరలు అందజేత



విజేతలకు అమ్మవారి పట్టుచీరలు అందజేస్తున్న ఎనిశెట్టి అశోక్‌గుప్తా

**రామాయంపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం రాత్రి శ్రీతుల్జాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అఖండ దీపారాధన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు డ్రా తీయడం అందులో విజేతలైన వారికి అమ్మవారి పట్టు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఎనిశెట్టి అశోక్, సుంకోజు దామోదర్, అక్కల మురళి, సార సురేష్‌కుమార్, రెడ్డమైన నరేష్, అక్కల నరేందర్, చిలుక సాయి కృష్ణ, బాసుల రవితేజ, సురేష్, అజయ్, జయంత్, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**మనూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బోరంగ గ్రామంలోని నల్లపోచమ్మ ఆలయ ఆవరణలో కొనసాగుతున్న దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన శుక్రవారం అమ్మ వారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే అర్చకులు ఎం సిద్దయ్యస్వామి, ఎం.నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామి అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి పూజలు నిర్వహించి, నక్షత్ర హారతి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

# గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తికి ఆత్మీయ సత్కారం



గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తిని సత్కరిస్తున్న సంఘం సభ్యులు

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త**

సిద్దిపేట జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కేడం లింగమూర్తికి హుస్నాబాద్ పోచమ్మవాడ మాల సంఘంతో పాటు మాల మహానాడు సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బురుగు కిష్టస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ వాడ మాల సంఘం అధ్యక్షులు జాల లక్ష్మయ్యతో పాటు సంఘం నాయకులు లింగమూర్తిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేడం లింగమూర్తి విద్యార్థి దశ నుండే అంబేద్కర్ భావాలు కలిగి అనేక ఉద్యమాలు నిర్వహించేవాడని, హుస్నాబాద్ మొదట హమాలీ సంఘాన్ని ఏర్పాటు చేశారని, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా, పార్టీ మండల అధ్యక్షులుగా, హుస్నాబాద్ మాజీ సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆయన ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలు పరిష్కరించారని గుర్తు చేశారు. ఆయన కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం ఈప్రాంతానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ ఆరే కిషోర్, సంఘం అక్కన్నపేట మండల అధ్యక్షులు యాస శ్రీనివాస్, నియోజకవర్గ మీడియా కన్వీనర్ జాల శ్రీనివాస్, పోచమ్మ వాడ మాల అధ్యక్షులు జాల లక్ష్మయ్య, దోమ ఆగయ్య,జాల ఆగయ్య,బురుగు యాదగిరి, సావుల వెంకటస్వామి, జాల రవిందర్, కేడం కనకరాజు, రవీందర్, దేవయ్య, రాజు, సుధాకర్, రాములు, ఆనందం, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ఆర్‌ఎస్ఎస్ పథసంచలన్ చేస్తున్న సంఘు కార్యకర్తలు

## జహీరాబాద్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పథసంచలన్

### -పాల్గొన్న మాజీ ఎంపి బిబి పాటిల్

**జహీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయ దశమి ఉత్సవం, సంఘ శతాబ్ది ఉత్సవాలను పురష్కరించుకుని శుక్ర వారం పట్టణంలోని జాతీయ రహదారి గుండా పథసంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నిర్వహించిన కర్ర సాధన కార్య క్రమం చూపరులను ఆకట్టుకుంది. క్రమ శిక్షణకు మారు పేరు ఆర్‌ఎస్ఎస్ అని కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన సహ ప్రాంత ప్రచారక్ కల్వగురి ప్రభు కుమార్ అన్నారు. నియోజవర్గానికి చెందిన 500 మంది స్వయం సేవకులు గణవేషాధారణతో పట్టణంలోని పురవీధుల గుండా జాతీయ రహదారి మీదుగా పథసంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి బిబి పాటిల్, డాక్టర్ నవల్‌కిశోర్ సారడ,ఆర్‌ఎస్ఎస్ నగర సహ సంఘచాలక్ డాక్టర్ సురేష్‌కులకర్ణి, నగర కార్యవాహ గొంటెల మహేష్, జిల్లా ప్రచార ప్రముఖ్ బోయిని శ్రీనివాస్, మంగిల్గి విఠల్, తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్‌గా ఉద్యోగం పొందిన రవికి సన్మానం



రవిని సన్మానిస్తున్న డిసిఆర్‌బి సిఐ మధుసూదన్‌గౌడ్

**వెల్దుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎంపికైన మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన రవిని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం డీసీఆర్‌బీ సీఐ మధుసూదన్‌గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో పెరిగి ఉన్నత విద్యాభ్యాసం చేసి ఉద్యోగం కోసం కష్టపడి టీచర్ ఉద్యోగం సాధించగం గొప్ప విషయమన్నారు. యువత చదువుపై దృష్టి పెట్టాలని, ఎంత కష్టపడి చదివితే అంత గొప్ప విజయం సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పోతరాజు కుమార్, అశోక్, శ్రీనివాస్, లింగం, రమేష్, సంతోష్, చిన్నింగి కిష్టయ్య, ముక్తాబాయి, మహిపాల్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వానికి మంచి స్పందన

### మండల అధ్యక్షుడు నీలి నాగేశ్

**నర్సాపూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండలంలో బిజెపి సభ్యత్వానికి మంచి స్పందన లభిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నీలి నాగేశ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి, మంతూర్, చిప్పల్‌తుర్తి తదితర గ్రామాల్లో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులు గ్రామాల్లో పర్యటిస్తు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వాన్ని సేకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు కాజు, రమేశ్, కిషోర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



చిప్పల్‌తుర్తిలో బిజెపి సభ్యత్వ నమెదును పరిశీలిస్తున్న నీలి నాగేశ్



సంగారెడ్డిలో వెల్‌నెస్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న టిఎస్

## సంగారెడ్డిలో వెల్‌నెస్ ఆసుపత్రి ప్రారంభం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలో శుక్ర వారం టిఎస్ ఐఐడిసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆసుపత్రి యండి లలేష్ వెంకటేశ్వర్లు, డాక్టర్లు, పీడియాట్రిషన్ ప్రవళిక, సందీప్ చౌహాన్, జీహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో బిజెపి సభ్యత్వ నమోదు



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం దృశ్యం

**కొల్చారం, అక్టోబరు 11 ప్రభాతవార్త:** బీజేపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూస్తూ ప్రజలు పార్టీని అక్కున చేర్చుకుంటున్నారని ఆ పార్టీ నేత వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కొల్చారంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ బీజేపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల యువత, గ్రామీణ ప్రాంత ప్రజలు పార్టీ సభ్యత్వం పట్ల ఆసక్తి చూపుతూ ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి నాని, నాయకులు యాదగిరి, అంజి, రహీం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఒడి బియ్యం సమర్పించిన భక్తులు



గ్రామ దేవతలకు ఒడి బియ్యం సమర్పిస్తున్న దుర్గామాత భక్తులు

**వెల్దుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన దుర్గా మాత అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గా మాత స్వాములు గ్రామ దేవతలైన పోచమ్మ, గంగమ్మ తదితర దేవాలయాల్లో ఒడి బియ్యం సమర్పించారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**నర్సాపూర్ అక్టోబరు 11. ప్రభాతవార్త:** ఈనెల 21న నిర్వహించే ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని దళితరత్న అవార్డు గ్రహీత ఎస్సీ 57 కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాఖమూరి యాదగిరి అన్నారు. ఎంబి ఎస్సీ 57 కులాల జాతీయ అధ్యక్షులు భైరి వెంకటేష్ మోచి, రాష్ట్ర అధ్యక్షులు బుచ్చన్న గోసంగి ఆధ్వర్యంలో అక్టోబర్ 21 తేదీన జరిగె ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి హోళియా దాసరి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమ దీక్షలో పాల్గొని బలనిరూపణ చేయాలన్నారు.59 ఎస్సీ కులాలను ఏబిసిడి వర్గీకరణలో అత్యంత వెనుకంజలో ఉన్న మా ఎంబిఎస్సీ 57 కులాల వారిని ఏ గ్రూపులో చేర్చాలని 59 ఎస్సీ కులాల వారిగా రాష్ట్ర ప్రభుత్వం జన కుల గణన వెంటనే చేట్లాలన్నారు.56 ఎస్సీ కులాల సమస్యలను పరిష్కరించేందుకుగాను నిర్వహించే ఈ కార్యమ్రానికి రాష్ట్రంలోని హోలిహోదాసరి కులస్తులుపెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శాఖమూరి యాదగిరి కోరారు. కార్యక్రమంలో హోళియోదాసరినాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : ఎమ్మెల్యే



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కళ్యాణలక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం అందజేయాలన్నారు. బతుకమ్మ పండగకు ఆడ పడచులకు బతుకమ్మ చీరెలను కానుకగా రెండు చీరెలు, రూ.500 నగదు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మండలంలోని 81 మంది లబ్దిదారులకు 81 లక్షల 9,396 రూపాయిల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2లక్షల 49 వేల రూపాయిల సిఎం ఆర్‌ఎఫ్ నిధులు మంజూరు కాగా చెక్కులను 6 మంది లబ్దిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ నహిముద్దీన్, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, కౌన్సిలర్ యాదగిరి, మాజీ జడ్‌పిటిసీ బాబ్యానాయక్, నాయ కులు సత్యంగౌడ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ గుప్త, నాగరాజుగౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, మాజీ సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, ఉప్పలపు అశోక్, కరుణాకర్, సామ్యానాయక్, బిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

**కంగ్టి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాన్ని పురస్కరించుకుని కంగ్టిలో పథ సంచలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగ్ అధికారి శ్రీఅంబరీష్ శ్రీమశ్చేందర్‌నాథ్ మహారాజ్, శ్రీచైతన్యమహారాజ్, ఖండ బాధ్యులు భూమయ్య, ఆంజనేయులు, గంపలి రాజు, గంపలి పండరి తదితరులు పాల్గొన్నారు. విభాగ్ అధికారి అంబరీష్ మాట్లాడుతూ దేశంలో హిందువులను సంఘటితం చేసి, సజ్జనశక్తిని పెంచే పనిని ఆర్‌ఎస్ఎస్ గత వంద సంవత్సరాలుగా చేస్తుందన్నారు.

## మనూర్ భవాని మాత సన్నిధిలో అన్నదానం

**మనూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భవానిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంటపం వద్ద అన్నదాన వితరణ నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## బిహెచ్ఈఎల్‌లో ఘనంగా ఆయుధ పూజ

**రామచంద్రాపురం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఎస్టేట్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం కార్మికులు ఆయుధ పూజలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. జనరల్ ఆసుపత్రి పిఅండ్ఎస్‌డి బిల్డింగ్, హెచ్ఆర్‌సి అండ్ పిఆర్‌తో పాటు పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు ఏర్పాటు చేసుకున్న పూజల్లో డికె బి రాజా సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ జీఎం హెచ్ఆర్ శ్రీనివాసరావు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు యూనిఫాం పంపిణీ

**చౌటకూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని పంచాయతీ కార్మికులకు శుక్రవారం ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ఈశ్వర్‌రాణి యూనిఫాంలను అందచేశారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులకు అధికారులు యూనిఫాంలను అందచేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, కారోబార్ జాఫర్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పేద మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థి రాంపల్ నాయక్

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మెడిసిన్‌లో సీటు పొందిన పేద విద్యార్థికి విద్యను అందుకునేందుకు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు విద్యార్థి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని ర్యాకల్ పలుగు తండాకు చెందిన రాంపల్‌నాయక్ మెడిసిన్‌లో చదువుకునేందుకు అర్హత సాధించినా చదువును అందుకునేందుకు అవసరమైన ఆర్థిక లేకపోవడంతో అప్పట్లో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న తన్నీరు హరీష్‌రావును కలుసుకోగా హరీష్‌రావు విద్యార్థి చదువుకునేందుకు మూడు సంవత్సరాలకుగాను 3లక్షల 80వేల రూపాయలను విడుతల వారిగా ఆర్థిక సహాయం అందచేశారు. చదువుకునేందుకు ఆర్థిక సహాయం అందచేసిన తన్నీరు హరీష్‌రావుకు శుక్రవారం హైదరాబాద్‌లోని హరీష్‌రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకేనే అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త టీచర్‌కు ఘనంగా సన్మానం

**రామాయంపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఉద్యోగాలు పొందినవారికి గ్రామస్తులు సన్మానం చేస్తున్నారు. అందులో భాగంగానే రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గల గొల్పర్తి గ్రామానికి చెందిన వ్యక్తి ఎస్‌జిటి సాధించారు. గొల్పర్తి గ్రామానికి చెందిన రొయ్యల రాజును పెద్దలు, యువకులు అందరూ కలిసి అతన్ని సన్మానించడం జరిగింది. రాజు తండ్రి చిన్నప్పుడే మరణించినా, అతని తల్లి కాయ కష్టం చేసి, సీతాఫలాలు అమ్మి, వంటలు చేసి, వ్యవసాయ కూలిగా చేసి ఎన్నో కష్టాలను లెక్కచేయక కుమారునినన చదివించి టీచర్గా చేసింది. తండ్రి లేని బాధను దృష్టిలో పెట్టుకొని కష్టపడి ఎన్నో కూఇ నాలి పని చేసుకుంటూ చదువుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో కసితో చదివి ఉద్యోగం సాధించాడు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ ఉపసర్పంచ్ చంద్రపు బాపురెడ్డి, కౌన్సిలర్ మల్యాల కిషన్‌తో పాటు తోట యాదగిరి, ఎర్రం సత్యం, కృష్ణ పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

## మూర్ఛవ్యాధితో బావిలో మునిగి రాములు మృతి

**న్యాల్‌కల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** సరదాగా ఈత కొడుతుండగా మూర్చవ్యాధి వచ్చి బావిలోనే ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం...గ్రామానికి చెందిన తెలుగు రాములు ఈ నెల 10వ తేదీన భార్య స్వరూపతో జహీరాబాద్‌కు దసరా షాపింగ్ చేసేందుకు వెళదాం.. ఇప్పుడే వస్తా... రెడీగా ఉండు అంటూ గ్రామ శివారులోని పటేల్ శ్రీనివాస్‌రెడ్డికి చెందిన వ్యవసాయ బావి(ఇంజెన్ బావి) గట్టుపై చెప్పులు, బట్టలు విప్పేసి బావిల ఈత కొట్టేందుకు దిగాడు. కాగా, ఈత కొడుతుండగా రాములుకు మూర్ఛవ్యాధి రావడంతో అది చూసిన అటుగా వెళుతున్న గ్రామానికి చెందిన చాకలి జగన్నాథ్ బావి వద్దకు వెళ్లి రాములును బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుండగా రాములు బావిలో మునిగిపోయాడన్నారు. జగన్నాథ్ విషయాన్ని రాములు భార్య స్వరూపకు ఫోన్‌చేసి సమాచారం అందించగా స్వరూర గ్రామస్థులతో కలిసి బావి వద్దకు చేరుకోగా రాములు జాడ వ్యవసాయ బావిలో కానరాలేదు. విషయాన్ని హద్నూర్ పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ రామునాయుడు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహం కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటికే రాత్రి కావడంతో గాలింపును వాయిదా వేసుకుని శుక్రవారం తిరిగి బావిలో మృతదేహం కోసం గాలించగా ప్రయత్నం సఫలీకృతమయింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామునాయుడు వివరించారు.

## లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

**చౌటకూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై లారీ బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్‌కు గాయాలైన సంఘటన చౌటకూరు గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...నారాయణఖేడ్ నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రక్ లారీ(హెచ్‌హెచ 18 బిహెచ్ 1541) చౌటకూరు గ్రామ శివారులోని ఎంపి డిక్షనరీ ఎదురుగా అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎసై పాటిల్ క్రాంతి పాటిల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.



చౌటకూరు శివారులో 161 జాతీయ రహదారిపై బోల్తా పడిన లారీ

